నవభూమి
హైదరాబాద్
05 ఏప్రిల్,2025 శనివారం|పేజిలు:10
www.epaper.navabhoomi.in




## కంచ గచ్చిబౌలి భూముల వివాదంతో
# అప్రమత్తమైన ప్రభుత్వం



**హైదరాబాద్ -నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 4:** కంచ గచ్చిబౌలి భూముల వివాదం తో ప్రభుత్వం అప్రమత్తమైంది. హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్ ,రెవెన్యూ ,జీహెచ్‌ఎంసీ ,అటవీ,హెచ్‌ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది

**భట్టి విక్రమార్కతో సీఎస్ సమావేశం..**

కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్‌ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. “కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం” అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. “హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకనుగుణంగా తెలంగాణలోనూ అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. అక్కడింకా అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ప్రారంభం కాకుండానే చెట్లను నరికివేయడంలో ఆంతర్యమేమిటి?” అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లోనే వందెకరాల్లో చెట్ల నరికివేత ఎంతో తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు. ఎవరు ఎంతటి స్థాయిలో ఉన్నా.. చట్టానికి అతీతులు కాదని వ్యాఖ్యానించారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరీకి నిర్దేశించింది. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పెద్దఎత్తున నిరసన తెలుపుతున్నారని విద్యార్థుల తరపున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర నారాయణ్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలోనే, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కంచ గచ్చిబౌలిలో ఎటువంటి కార్యకలాపాలు చేపట్టకూడదని ధర్మాసనం ఆదేశించింది. “కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని సీఎస్ సందర్శించాలి. ఈనెల 16లోపు అఫిడవిట్ దాఖలు చేయాలి. అమికస్ క్యూరీ లేవనెత్తిన ఐదు ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. అటవీ భూమిగా భావిస్తున్న కంచ గచ్చిబౌలిలో చెట్లను తొలగించి అభివృద్ధి కార్యకలాపాలు అంత హడావుడిగా చేపట్టాల్సిన అవసరమేంటి?, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ మదింపు ధ్రువీకరణ నివేదిక తీసుకుందా?, చెట్ల నరికివేత కోసం అటవీ అధికారుల నుంచి అవసరమైన అనుమతులు పొందారా? స్థానిక చట్టాలను అమలు చేశారా!? మార్చి 15న అటవీ భూమి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో అటవీ, పర్యావరణ వ్యవహారాల్లో నిపుణులు కాని అధికారులను నియమించాల్సిన అవసరమేంటి? వారికి అడవుల గురించి ఉన్న అనుభవమేంటి?, అక్కడ నరికిన చెట్లతో, వచ్చిన కలపను ఏం చేస్తోంది? అనే ప్రశ్నలకు సమాధానాలతో కూడిన సమగ్ర నివేదిక సమర్పించాలి” అని సీఎసకు ఆదేశాలు జారీ చేసింది.

## రేషన్ కార్డుదారులకు
# శుభవార్త చెప్పిన ప్రభుత్వం



**హైదరాబాద్ -నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 4:** రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం ప్రక్రియ గడువును మళ్లీ పొడిగించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు దీనిని పొడిగించినట్లు ప్రకటించింది. అసలు అయితే మార్చి 31వ తేదీ వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం.. అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పొడిగింపు వల్ల ఇప్పటి వరకు పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30 వరకు ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చునని సూచించింది. అధికారులు సైతం ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని సూచించింది. ఎందుకంటే మరోసారి గడువు పొడిగించే అవకాశం ఉండక పోవచ్చని వివరిస్తున్నారు. %వ-ఖ్జ% పూర్తి చేయని వారి రేషన్ కార్డులు రద్దు కావచ్చునని స్పష్టం చేస్తుంది. దీని వల్ల ఉచిత రేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రచారం నిర్వహిస్తోంది. %వ-ఖ్జ% ప్రక్రియను సులభంగా పూర్తి చేయడానికి రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించవచ్చునని కేంద్రం స్పష్టమైన వివరణ ఇచ్చింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు గడువు సైతం విధించింది. ఈ గడువు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వ సిబ్బంది విచారణ చేపట్టి.. అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజురు చేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు ఒక్క రేషన్ కార్డు సైతం మంజూరు చేయలేదంటూ ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం విధితమే.

## కేటీఆర్ వ్యాఖ్యలపై సర్కార్
# సీరియస్

## చర్యలకు రంగం సిద్ధం



**హైదరాబాద్ -నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 4:** తెలంగాణ ప్రభుత్వ భూములు ఎవ్వరూ కొనొద్దంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సర్కార్ సీరియస్ అయ్యింది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద కొనుగోలు చేసిన భూములను తిరిగి తీసుకుంటామని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ సర్కార్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు గత బీఆర్ఎస్ సర్కార్?లో అమ్మిన ప్రభుత్వ భూముల వివరాలను ఆరా తీస్తోంది. ఎన్ని ఎకరాలను అమ్మారు?, ఎంత నగదు సేకరించారనే లెక్కలు తీస్తోంది. ఆ భూముల్లో నరికిన చెట్లు, నిబంధనల ఉల్లంఘన వంటి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం వద్ద భూములు కొనుగోలు చేసిన వారికి నోటీసులు సైతం ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూములకు టైటిల్ ఇచ్చే విషయంపైనా పునరాలోచనలో పడినట్లు సమాచారం. అలాగే ఆ భూముల్లో ఎకో పార్క్, వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసే యోచనలో రేవంత్ రెడ్డి సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. వన్యప్రాణులున్న భూముల్లో నిర్మాణాలు చేపట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పర్యావరణవేత్తలు, విద్యార్థులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీని ఫోర్త్ సిటీకి తరలించాలని ప్రభుత్వం భావిస్తోంది. అనంతరం ఆ ప్రదేశంలో వన్యప్రాణి సంరక్షణ కేంద్రం, ఎకో పార్క్ నిర్మాణం దిశగా ప్రభుత్వవర్గాలు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

# కనీస సదుపాయాల కల్పనకు కృషి

■ పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 4:** కొండాపూర్ డివిజన్ పరిధిలో గల ఓయూ ప్రొఫెసర్ కాలనీలో రూ.60 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలియజేశారు. కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు కోరుకొనే విధంగా కాలనీలను అభివృద్ధి చేసే బాధ్యత మాపై ఉందని, పూర్తి స్థాయిలో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ చాంద్ పాషా, కొసరాజు లక్ష్మణ్, సుద్దపల్లి విజయ్ కృష్ణ, విజయ్ శర్మ, కరీంలాలా, పెరుక రమేష్ పటేల్, మధు ముదిరాజ్, దీపక్ కచ్చావా, బోయినపల్లి గోపీకృష్ణారావు, కొండల విద్యాసాగర్ రెడ్డి, అరుణ్, శ్రీకాంత్, అజిత్ రెడ్డి, సిహెచ్ సంతోష్, కె.సంతోష్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, రజనీకాంత్, బుడుగు తిరుపతి రెడ్డి, రవిశంకర్ నాయక్, ఎర్ర రాజు, బసవ రాజు, కాట్రగడ్డ బసవశంకర్, తదితరులు పాల్గొన్నారు

## గాయపడిన లారీ డ్రైవర్‌కు లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆర్థిక సహాయం



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి , ఏప్రిల్ 4 :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన లారీ డ్రైవర్ కు అల్వాలోని శ్రీ సిద్ధి వినాయక లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం ఈసీఐఎల్ లో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లారీ డ్రైవర్ మహేందర్ నాయక్ ను కలిసి లారీ అసోసియేషన్ అధ్యక్షులు బలవంత రెడ్డి నాయకత్వంలో లక్షా 30 వేల ఆర్థిక సహాయం అందించారు . వారి కథనం ప్రకారం అల్వాల్ నివాసి అయిన రాజు వద్ద మహేందర్ నాయక్ లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న డు . పది రోజుల క్రితం అల్వాల్ నుండి ఏటూరు నాగారంలో ఇసుక తీసుకురావడానికి ఖాళీ లారీ తీసుకొని వెళ్తున్నారు . స్టేషన్ ఘనాపూర్ వద్ద జరిగిన ప్రమాదంలో రెండు కాళ్లకు ప్రమాదం జరిగింది . ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స మద్దుతున్న అతనికి శ్రీ సిద్ధి వినాయక లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బలవంత రెడ్డి ఆధ్వర్యంలో లారీ ఓనర్ లక్ష రూపాయలు కమిటీ సభ్యులు 30 వేల రూపాయలు కలిపి బాధితునికి చికిత్స నిమిత్తం అందజేశారు .

## చెన్నరాయిని చెరువులో గుర్రపు డెక్క తొలగించాలి

### ముంపు ప్రాంతాలను పరిశీలించిన కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 4 :** అల్వాల్ డివిజన్ పరిధిలో చెన్నరాయిని చెరువులో గుర్రపు డెక్కన్ వెంటనే తొలగించాలని కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరద నీటి ముంపు ప్రాంతాలను 134 డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి చిన్న రాయుడు చెరువు ఆనందరావు నగర్ కాలనీలలో సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చిన్నపాటి వర్షానికి కాలనీలలో నీరు చేరుతుందని గుర్రపు డెక్క తో నిండి దోమలు విజృంభిస్తున్నాయని చెరువులో నీరు సక్రమంగా బయటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు గుర్రపు డెక్కను తీసివేయాలని అధికారులను కార్పొరేటర్ శాంతి చింతల శ్రీనివాస్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు హరిబాబు లారెన్స్ శ్రీనివాసు రావు నాయకులు యాదగిరి గౌడ్ చరణ్ గిరి ప్రేమ్ కుమార్ సాజిద్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు


## వర్షానికి మరమ్మతు చేయిస్తా: రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 4:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలో దేవేందర్ నగర్‌లి నుండి .కైసర్ నగర్ పోయే మెయిన్ రోడ్లో సుబ్రహ్మణ్యస్వామి గుడి రోడ్లో రాత్రి కురిసిన వర్షానికి రోడ్డుమీద నీరు నిలబడి వాహనదారులు ఇబ్బందులు గురి అవుతున్న సందర్భం గాగాజుల రామరం కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడు తూ సంబంధిత అధికారులత మాట్లాడిసమస్యను ప్రకటిస్తామన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ గుమ్మడిదల ఏఈ రవి కిషోర్










**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి-** లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు గుమ్మడిదల అసిస్టెంట్ ఇంజనియర్ రవి కిషోర్ ను పట్టుకున్నారు. పటాన్ చెరులోని నీటిపారుదల సబ్ డివిజన్ కార్యాలయంలో ఏసిబి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. గుమ్మడిదల నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనియర్ రవి కిషోర్ లక్ష రూపాయలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ సిటీ రేంజ్-2 డిఎస్పి శ్రీధర్ నెత్రుత్వంలోని అధికారుల బృందం పట్టుకున్నారు. గుమ్మడిదల మండలంలో నాల అనుమతి పత్రం గురించి సంతోష్ అనే వ్యక్తి దగ్గర 10 లక్షల రూపాయలు గుమ్మడిదల నీటిపారుదల అసిస్టెంట్ ఇంజనియర్ డిమాండ్ చేశారు. దానికి 7 లక్షల రూపాయలకు రవి కిషోర్ ఒప్పందం కుదుర్చుకున్నాడు . దాంతో గత నెల 28వ తేదీ నుంచి రోజు ఫోన్ చేస్తుండడంతో హైదరాబాద్ ఏసీబీ కార్యాలయంలో బాధితుడు ఆశ్రయించాడు.

ఒప్పందంలో బాగంగా శుక్రవారం ఉదయం పటాన్ చెరు నీటిపారుదల కార్యాలయంలో మొదటగా లక్ష రూపాయలు ఏఈ రవి కిషోర్ కార్ డాష్ బోర్డులో డబ్బులు పెడుతుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డాడు. మొత్తం డబ్బులు ఏఈ తో పాటు ఇంకా పై అధికారులు ఏమైనా ప్రమేయం ఉందా ఒక్కడే డిమాండ్ చేశాడా అనే కోణంలో విచారణలో తేలాల్సి ఉందని ఏసీబీ అధికారులు తెలిపారు. లక్షరూపాయలు స్వాధీనం చేసుకుని ఏఈ రవి కిశోర్ ను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరుస్తామని మీడియాకు ఏసీబీ అధికారి డీఎస్పీ శ్రీధర్ ( హైదరాబాద్ రేంజ్ - 2) వెల్లడించారు.

## అల్వాల్ బాలికల హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలి పదవి విరమణ సభ

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 4 :** ప్రభుత్వ బాలికల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి పదవి విరమణ అభినందన సభ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా విద్యాధికారి శ్రీమతి విజయ కుమారి హాజరయ్యారు సంధ్యారాణి గత 11 సంవత్సరముల నుండి గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలుగా హెడ్మాస్టర్ గా కొనసాగుతున్నారు ఆమె వచ్చినప్పుడు శిథిలావస్థలో ఉన్న బిల్డింగును ప్రో కర్మ ఇతర దాతల నుండి సహాయం తీసుకుంటూ అమూల్యమైన సేవలను అందించారనిఎంఈఓ తెలిపారు అందరితో స్నేహపూర్వకంగా ఉండి అటు ఉపాధ్యాయులతోని ఇటు విద్యార్థులతో కూడా కలుపుకొని పోయి బాలికల ఉన్నత పాఠశాలను అగ్రగామిగా ఉంచారు ఈ కార్యక్రమంలో బాలికల అసిస్టెంట్ హెచ్ఎం సునీత మోహన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గోపాల్ రెడ్డి వసంత రమేష్ ఎంఈఓ మురళీకృష్ణ



కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

## కౌకూర్ ధరణి ఎంక్లేవ్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం

### కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 4:** మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ధరణి ఏన్ క్లేవ్ లో మౌలిక సదుపాయాలకు కల్పనకు కృషి చేస్తామని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ తెలిపారు . శుక్రవారం కాలనీలో 38 లక్షల రూపాయల వ్యయంతో 400 మీటర్ల దూరం నూతనంగా వెయ్యనున్న సిమెంట్ రోడ్డు పనులకు ఆయన పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలో అంచెలంచెలుగా సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేస్తామని జితేంద్రనాథ్ తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సూర్య వెంకటరత్నం, రవి, భూషణం, రవీందర్, సునీల్, దేవేందర్, శివ రెడ్డి, విశ్వం , ఆనంద్, తివారి, మాధవ రెడ్డి, అరుణ , కృష్ణవేణి, శారదా కాంగ్రెస్ కమిటీ లీడర్స్, మెంబెర్ - సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మల్లికార్జున్, వెంకటేష్ గౌడ్ , గౌతమ్ , దేవా, లడ్డు, నర్సింగ్, చింటూ, వెంకట్, భగీరథ, సంజీవ, శ్రీశైలం యాదవ్, చందు, శివ, నాగరాజ్, శ్రీకాంత్, కోటి చారీ పాల్గొన్నారు

## శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో సర్వదేవత మూల మంత్ర జపంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ,గండిమైసమ్మ గణేష్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన సర్వదేవత మూల మంత్ర జపంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించబోయే శ్రీ గణపతి, శ్రీ సుబ్రమణ్య స్వామినాగదేవత,నవగ్రహాలనదర్శించుకున్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీవీరాంజనేయుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, రాము గౌడ్,మల్లేష్ యాదవ్, గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, పూలెందర్ రెడ్డి, సుజిత్, మధుకర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# జేఎన్టీయూ సుల్తాన్‌పూర్

# ఫార్మసీ కళాశాల విస్తరణకు భూమి కేటాయింపు

- ఆంద్రోల్ గ్రామంలో 15 ఎకరాల భూమిని కేటాయించిన జిల్లా కలెక్టర్
- విశ్వవిద్యాలయానికి భవిష్యత్తులో మెరుగైన వృద్ధికి దోహదం చేయనున్న భూ కేటాయింపు





**కూకట్ పల్లి, ఏప్రిల్ 4, నవభూమి ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా ఆంద్రోల్ మండలంలో ఉన్న జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, సుల్తాన్‌పూర్ విస్తరణకు గాను 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అనుమతి మంజూరు చేశారు. ఆంద్రోల్ గ్రామంలోని సర్వే నంబర్ 1141/%ా% లో ఉన్న ఈ భూమిని కళాశాల అవసరాల కోసం ఉపయోగించనున్నారు. ఈ మేరకు గురువారం నాడు ఆంద్రోల్-జోగిపేట్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ పందు భూమికి సంబంధించిన అధికారిక పత్రాలను జేఎన్టీయూహెచ్ ఉపకులపతి డా. టి. కిషన్ కుమార్ రెడ్డి లాంఛనంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం చీఫ్ ఇంజనీర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. చంద్రశేఖర్ మరియు సుల్తాన్‌పూర్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. సునీతా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌరవ ఉపకులపతి మాట్లాడుతూ...ఈ భూమి కేటాయింపుతో ఫార్మసీ కళాశాల మరింత విస్తరిస్తుంది. ఆధునిక విద్యా సదుపాయాలు, పరిశోధనా కేంద్రాల ఏర్పాటుకు ఇది ఎంతో దోహదపడుతుంది. విద్యార్థులకు మెరుగైన శిక్షణతో పాటు పరిశోధనలకు తగిన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. అలాగే, ఈ అవకాశాన్ని కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి డామోదర రాజా నర్సింహ జిల్లా కలెక్టర్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇది కేవలం భూమి కేటాయింపు మాత్రమే కాదు, ఇది విశ్వవిద్యాలయ అభివృద్ధికి, రాష్ట్ర విద్యారంగ ప్రగతికి ఒక మైలురాయని ఉపకులపతి పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా జేఎన్టీయూహెచ్ పరిధిలో ఉన్న విద్యాసంస్థల పటిష్టతకు, విస్తరణకు దోహదం కలిగే అవకాశం ఉంది. తద్వారా విద్యార్థులకు మరిన్ని అవకాశాలు, నాణ్యమైన విద్య అందుబాటులోకి రానున్నది.

# శ్రీవారి కళ్యాణంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు దంపతులు

- శ్రీవెంకటేశ్వర ఆలయంలో 34వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం
- పుణ్య కార్యక్రమాలలో పాల్గొనడం వలన మనిషి ఆధ్యాత్మికంగా ఎదుగుతాడు
- సమాజ మేలుకోసం, ధర్మ పరిరక్షణ కోసం అందరం ఐక్యంగా ఉండాలి






**కూకట్‌పల్లి,ఏప్రిల్ 4, నవభూమి ప్రతినిధి :** కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 2వ తేదీ నుండి 34వ వార్షిక బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయం ప్రత్యేకంగా అలంకరించబడి, భక్తుల రాకపోకలతో క్షేత్రం సందడిగా మారింది. ఈ పుణ్య సందర్భాన్ని పురస్కరించుకుని, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తన సతీమణి సమేతంగా ఈరోజు ఆలయాన్ని దర్శించి, శ్రీవర్ల శాంతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ కళ్యాణోత్సవం లో శ్రీవారి అనుగ్రహం పొందినట్లు ఆయన అన్నారు. కళ్యాణ కార్యక్రమం అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేసి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పుణ్యకార్యక్రమాలలో పాల్గొనడం వలన మనిషి ఆధ్యాత్మికంగా ఎదుగుతాడు. భగవంతుడి అనుగ్రహం సాధించేందుకు ఇది మంచి మార్గం. లోకకల్యాణార్థం జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రతి ఒక్కరికి ఆనందాన్నిచ్చే విధంగా కొనసాగుతున్నాయి, అని తెలిపారు. అలాగే, రాబోయే ఏప్రిల్ 6వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించబోయే శ్రీరామనవమి వేడుకల్లో ప్రతి ఒక్క హిందువు తప్పకుండా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది మన సంస్కృతి, మన గర్వం. సమాజం మేలుకోసం, ధర్మ పరిరక్షణ కోసం మనం అందరం ఐక్యంగా ఉండాలని విన్నవించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ పలు ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం పన్నాగం

**గార్ల, నవభూమి, ఏప్రిల్ 4:** ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పన్నాగం పన్నుతున్నదని అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ అన్నారు. గార్ల న్యూ డెమోక్రసి పార్టీ కార్యాలయంలో శుక్రవారం సంఘం నాయకుడు సూత్రపు మనోహర్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల పట్ల వివక్షత ప్రదర్శిస్తుందని, ప్రతి సంవత్సరం ఉపాధి హామీకి బడ్జెట్ లో కోత విధిస్తుందని దీన్నిబట్టి పేద ప్రజల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఏ పాటి శ్రద్ధ ఉందో అర్థమవుతుందన్నారు. వలసలు నివారించి కూలీలకు పని కల్పించడం కోసం ఉద్దేశించిన ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం కోసం ప్రయత్నం చేస్తుందని, ఆ నిధులను ఉత్పత్తి ఇవ్వని రంగాలకు దారిమళ్లిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 307 రూపాయలు మాత్రమే పెంచిందని, ఏలాంటి కొలతలు లేకుండా రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, కుటుంబంలో ప్రతి ఒక్క మనిషికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, నీడ, మంచినీళ్లు, వైద్య సదుపాయం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్, రవాణా చార్జీలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ శక్తుల ఉత్పత్తులకు వేలాది రూపాయలు పెంచే పాలకులు కూలీలకు పెంచడంలో అశ్రద్ధ వహిస్తుందని కేంద్ర ప్రభుత్వం కార్పొరేషన్ శక్తులకు అడుగులకు మడుగులు ఒత్తుతుందని దేవేందర్ విమర్శించారు.

## తప్పుడు రిజిస్ట్రేషన్‌పై చర్యలు తీసుకోవాలి





**కుత్బుల్లాపూర్– ఏప్రిల్ 4:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ లో అవినీతి, మోసపూరిత డాక్యుమెంట్‌పై ఆరోపణలు కుత్బుల్లాపూర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన అవినీతి, మోసాలపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. డాక్యుమెంట్ నెంబర్ 4062/2023, "అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ విత్ పొసెషన్" అనే పత్రం అనుమానాస్పదంగా ఉందని, దీనిలో ఆధార్, పాన్ కార్డులు తప్పుగా మార్చబడినట్లు గుర్తించామని ఫిర్యాదుదారులు తెలిపారు. ఈ డాక్యుమెంట్ భగ్యలక్ష్మీ కాలనీ, ప్లాట్ నంబర్ 215, 300 చదరపు యార్డుల స్థలానికి సంబంధించినది. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కుటుంబ బంధువులు ఈ మోసంలో భాగమైనట్లు ఆరోపణలు ఉన్నాయి. గతం ఇక్కడ పని చేసిన సబ్-రిజిస్ట్రార్ జ్యోతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ డాక్యుమెంట్‌ను రద్దు చేయాలని, క్రిమినల్ కేసు నమోదు చేసి పూర్తి విచారణ జరపాలని ఫిర్యాదుదారులు డిమాండ్ చేశారు. అకులా సతీష్ , నల్ల జయశంకర్ గౌడ్ , రవి ,అరుణ్ రావు , శ్రీనివాస్ గౌడ్ , చందు తదితరులు ఈ ఫిర్యాదులో పాల్గొన్నారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ లోని గణేష్ నగర్ లో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక హోమమ్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ శ్రీ వీరాంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, రాము గౌడ్, సాయి యాదవ్, మాజీ సర్పంచ్ ఆకుల నవీన్, బీఆర్ఎస్ మున్సిపల్ బీసీ శాఖ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, యూత్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మరియు స్థానిక నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రంగారెడ్డి జిల్లా బిజెపి నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

■ ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి :04: ఏప్రిల్–** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో మనసురాబాద్ డివిజన్లో ఏర్పాటుచేసిన జిల్లా బిజెపి నూతన కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో లివనిపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజులలో బిజెపి కార్యాచరణను లిఅటల్ బిహారీ వాజ్పేయి ఉత్సవాలులి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, లిఅంబేద్కర్ పూలే జయంతి ఉత్సవాలలి గురించి అలాగే రానున్న ఎలక్షన్లలో బిజెపి పార్టీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానని మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో బూర నర్సయ్య గౌడ్ ,పేరాల శేఖర్ జీ,సుభాష్ చందర్ జీ,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జీ రవి కుమార్ యాదవ్ జోగ్రిగల శ్రీకాంత్ ,కొత్త రవీందర్ గౌడ్ ,కళ్ళెం బాల్ రెడ్డి ,చెన్నకేశవ రెడ్డి, కొప్పుల నరసింహ రెడ్డి, లచ్చి రెడ్డి ,కళ్ళెం నవజీవన్ రెడ్డి,బండారి భాస్కర్ ,మహిళా మోర్చా నాయకులు గీతా రెడ్డి , గంగాధర్ రెడ్డి , శివ సింగ్, అనిల్ గౌడ్,రాధాకృష్ణ యాదవ్, హనుమంత నాయక్, నరేంద్ర ముదిరాజ్, సంజీవ్ , అశోక్ , మహిళా మోర్చా నాయకులు, బీజేవైఎం నాయకులు, ఎల్బీనగర్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు పారందా సాయి పాదూరి, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

■ గాజులు రామాపురం తత్వస్కూల్, ప్రైవేట్ పంక్షన్ హాల్‌తో పాటు, కబ్జాకు గురైనా ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకోవాలి



**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 4:(నవభూమి ప్రతినిధి)** సర్వే నంబర్ 79లో భూమి ఆక్రమణలు, ఫైనల్ డిఐ. నివేదిక జారీ, మరియు అక్రమ నిర్మాణాల తొలగింపుపై చర్యలుతీసుకోవాలనవిజ్ఞప్తిగౌరవనీయులైన సంపాదకులకు,నమస్తే!మన ప్రాంతంలోని కూత్బుల్లాపూర్ మండలంలో సర్వే నంబర్ 79 సర్వే నంబర్ 219కి సంబంధించిన భూమి ఆక్రమణలు తీవ్ర సమస్యగా మారాయి. ప్రభుత్వ భూములపై కొందరు వ్యక్తులు మోసపూరిత పత్రాలను ఉపయోగించి అక్రమంగా ఆక్రమణలు చేపట్టారు. ఈ విషయంపై పోలీసులు ఇప్పటికే కేసులు నమోదు చేసినప్పటికీ, తగిన చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతోంది.ప్రస్తుతం, మా పర్యవేక్షణలో మరియు స్థానిక ప్రజల సహకారంతో, డిప్యూటీ ఇన్స్పెక్టర్ డి.ఐ. ఆధ్వర్యంలో సర్వే నిర్వహించబడింది. ఈ సర్వే యొక్క తుది నివేదిక జారీ అయినప్పటికీ, దాని ఆధారంగా సర్వే నంబర్ 79లో జరిగిన భూమి ఆక్రమణలను గుర్తించాము. అలాగే, సర్వే నంబర్ 219లో అక్రమంగా భూమిని ఆక్రమించిన వారి వివరాలు కూడా నమోదు చేయబడ్డాయి.ప్రభుత్వ భూములపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని , కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారుఅదనపుసమాచారం:సర్వే నివేదిక స్కెచ్%ఖీ×=% నంబర్లు: 305/2023, 306/2023, 373/2023ఇట్లు, అకుల సతీష్ బృందం కూత్బుల్లాపూర్ నియోజకవర్గం నల్ల జై శంకర్ గౌడ్, అరుణ్ రావు, శ్రీనివాస్ గౌడ్, చందు 11,12,13,127 గాజుల రామారా నందు ప్రభుత్వ భూములో ఆక్రమించుకొని ప్రవేట్ సర్వేనెంబర్ అయినా 14, 128 సర్వే నెంబర్లు చూపిస్తూ ప్రభుత్వ భూమిని ప్రవేట్ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం కాకుండా ప్రభుత్వ భూమిలో కేవిఎస్ ఫంక్షనల్ నిర్మాణం తత్వ స్కూల్ ఇతర ప్రైవేట్ బిల్డింగుల నిర్మాణం జరిగింది. ఈ విధంగా ప్రభుత్వ భూములు ఆక్రమించుకోవడమే కాకుండా అక్రమ రిజిస్ట్రేషన్ అక్రమ నిర్మాణ అనుమతులు అక్రమ వినియోగంపై తక్షణమే పూర్తిస్థాయిలో ఈ నాలుగు సర్వే నెంబర్లను 11,12,13,127 సర్వే చేసి ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేసిన వారిపై తక్షణమే పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చి వేయడం కాకుండా, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

■ కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 04, (నవభూమి ప్రతినిధి) :** ముఖ్యమంత్రి సహయ నిధి నిరుపేదలకు వరమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మొత్తం రూ.1,03,250 మంజూరయ్యాయి.అట్టి చెక్కులను శుక్రవారం మూసాపేట్ కు చెందిన నరసింహ చారి కి రూ.60,000 చెక్కు, బాలానగర్ కు చెందిన బీరగోని సరోజ కి రూ.39,000 చెక్కు, అల్లాపూర్ కు చెందిన రైనీ భూలక్ష్మి కి రూ.42,500 చెక్కు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరయ్యాయి. ఈ చెక్కులను బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలు మరెంతో మందికి ఆదరణగా నిలుస్తున్నాయని తెలిపారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ, తమ సమస్యలు పరిష్కారానికి అందించిన మద్దతును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, తూము వేణు, పుష్పరెడ్డి, లక్ష్మయ్య, దండగుల యాదగిరి, రాఘవేందర్, కుక్కల రమేష్, యుగేందర్, మధు గౌడ్, మేకల రమేష్, మల్లికార్జున్ యాదవ్, మస్తాన్ రెడ్డి, అయాజ్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమిని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 4:(నవభూమి ప్రతినిధి)** శ్రీ రామనవమి పండుగను దృష్టిలో ఉంచుకుని బాచుపల్లి పిఎస్ పరిమితుల నిర్వాహకులందరికీ పిఎస్ బాచుపల్లి వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించాము. డిసిపి బాలంగర్ సర్ శబ్ద కాలుష్యం, సమయాలు, దేవాలయాల వద్ద సరైన క్యూ లైన్ గురించి సూచనలు ఇచ్చారు. ఎసిపి కూకట్‌పల్లి డిఐ, సెక్టార్ ఎస్ఐలు పిఎస్ల ఈ సెషన్‌కు హాజరయ్యారు , ఎస్‌హెచ్‌ఓ బాచుపల్లి పిఎస్

# ఉర్సు ఈ షరీఫ్ కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ లో మైనారిటీ సభ్యులు వారు ఏర్పాటు చేసిన ఉర్సు ఈ షరీఫ్ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు అమరం గోపాల్ రెడ్డి, కొర్ర శంకర్ నాయక్, 27వ వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్ నాయక్, నాయకులు భిక్షపతి, మహేందర్ నాయక్, సభ్యులు మొహమ్మద్ ఖాజా, మహమ్మద్ ఖాజా బాబా స్థానిక నాయకులు పాల్గొన్నారు

# స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి :కార్పొరేటర్ కొలుకుల జగన్

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 4:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరి నగర్ లో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ జగన్ గారు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న సీసీ. రోడ్ యుజిడి పనులను బోర్ వెల్స్. త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు. లిఈ కార్యక్రమంలో. డివిజన్ మాజీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్. పాపిరెడ్డి. బొగ్గుల సురేష్. తమ్మయ్య రమేష్. నటరాజ్. చిన్న . డివిజన్ మహిళా అధ్యక్షురాలు. ఇంద్ర గౌడ్. వరలక్ష్మి. జ్యోతి. బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు





# రోడ్ల వెంబడి చెత్త వేస్తే రూ.1000 జరిమానా

- మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్
- జి రాజు హెచ్చరిక
- ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సైన్ బోర్డులతో విస్తృత ప్రచారం



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో రోడ్ల వెంబడి చెత్త వేస్తే ఇక నుంచి వెయ్యి రూపాయల జరిమానా తప్పదని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి రాజు హెచ్చరించారు. శుక్రవారం ఆయన ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించేందుకు గాను సైన్ బోర్డులను మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. బహిరంగ ప్రదేశాలు ,రోడ్లకు ఇరువైపులా చెత్త వేస్తే రూ.1000/- జరిమానా విధిస్తామని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో ముఖ్యంగా ప్రధాన రహదారుల వెంట బహిరంగంగా చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు సర్కిల్ పరిధిలో విస్తృతమైన ప్రచారం నిర్వహిస్తున్నట్లు మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి రాజు పేర్కొన్నారు. అదేవిధంగా సర్కిల్లో పారిశుద్ధ్యం మెరుగుదలకు అనేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బహిరంగ చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి స్థానిక కార్పొరేటర్లు , ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం జరుగుతున్నదని అదేవిధంగా అవగాహన కార్యక్రమాలు అనేక విధాలుగా చేపట్టే ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కోరిన వెంటనే సైన్ బోర్డు ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 20 సైన్ బోర్డ్స్, ఒక సీసీ కెమెరా సుమారు 35 వేల రూపాయల విలువగల వాటిని అందజేశారు. వంటి అరుష్




సుజుకి యాజమాన్యం విశేష్ కుమార్ జైస్వాల్ జనరల్ మేనేజర్ అరుష్ సుజుకి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

మల్కాజిగిరి పారిశుద్ధ్యం అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కేవలం జిహెచ్ఎంసి అధికారులు సిబ్బంది వారే కాకుండా ప్రజలు స్వచ్ఛందంగా పారిశుద్ధ్య చర్యలు పాటించాలని కోరారు . స్వచ్ఛంద సంస్థలు ఇండస్ట్రీస్ తమవంతుగా సి ఎస్ ఆర్ (కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ) క్రింద ముందుకు వచ్చి తమ వంతుగా పారిశుద్ధ్య మెరుగుదలకు అవసరమైన వస్తువులను ఇవ్వాటానికి సహకరించాలని మల్కాజిగిరి వ్యాపారవేత్తలను కోరారు, ఆరుష్ సుజుకి వారిలాగా వ్యాపారవేత్తలు ముందుకు వచ్చినట్లయితే అనేక బహిరంగ చెత్త వేసే ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవచ్చునని అదేవిధంగా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తమ తమ కాలనీలో బహిరంగం ప్రదేశాలలో చెత్త వేయకుండా కాలనీ వాసులకు అవగాహన కల్పించాలని వాట్సాప్ గ్రూప్ ద్వారా అందరికీ సమాచారం అందించాలని డిప్యూటీ కమిషనర్ జి రాజు కోరారు . అవగాహన ఉండి కూడా రోడ్ల వెంబడి చెత్త వేస్తే దానికి వారే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన అన్నారు. చెత్త వేసే సమస్య పరిష్కారం కాకపోతే అందుకు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కే మంజుల సర్కిల్ ఉప వైద్యాధికారిని మాట్లాడుతూ సర్కిల్లో పరిధిలోని బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసే ప్రాంతాలు అనేకంగా ఉన్నాయని తమవంతుగా ఇప్పటివరకు సుమారు 25 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఇంకా చేయవలసినవి చాలా ఉన్నాయని అందుకు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కానీ వ్యాపారవేత్తలు ముందుకు వచ్చి సి ఎస్ ఆర్ (కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ద్వారా ముందుకు వచ్చి తమ వంతుగా సీసీ కెమెరాలు అవగాహన బోర్డులు గోడలపై చేతి వ్రాతలు పూల మొక్కలు పెంచడం లాంటివి చర్యలు చేపట్టాలని కోరారు.

కార్యక్రమంలో అరుష్ సుజికి జనరల్ మేనేజర్ విశేష్ కుమార్ జైస్వాల్ మాట్లాడుతూ మల్కాజిగిరి సర్కిల్ ప్రాంతాన్ని బ్యూటిఫుల్ గా చేయాల్సిన అవసరం ఎంత ఉందన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జి రాజు, సర్కిల్ ఉప వైద్యాధికారిని డాక్టర్ కే మంజుల, చింత శ్రీనివాస్ శానిటరీ సూపర్వైజర్, అరుష్ సుజుకి జనరల్ మేనేజర్ శ్రీ విశేష్ కుమార్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు .


# పాలకులు రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించాలి

- మదీనగూడలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 4:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ప్రచార కార్యక్రమాన్ని శేరిలింగంపల్లిలో నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం రంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహా రెడ్డి నేతృత్వంలో శేరిలింగంపల్లి, చేవెళ్ల నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మదీనగూడలోని కిన్నెర గ్రాండ్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ, కనెక్ట్ సెంటర్ ఇంచార్జ్ దుర్గం భాస్కర్, ఏఐసీసీ కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, చేవెళ్ల, శేరిలింగంపల్లి నియోజకవర్గ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ టీపీసీసీ కోఆర్డినేటర్ గుత్తా అమిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ బీమ్ భరత్, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, పూజిత గౌడ్ పాల్గొని నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి కార్యకర్తలకు నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదని అన్నారు. రాజ్యాంగం ప్రకారం





ప్రజాస్వామ్య వ్యవస్థలను గౌరవించాల్సిన పాలకులు వాటిని నాశనం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. జాతి ఐక్యత ముఖ్యమని మహాత్మాగాంధీ పేర్కొన్న మాటలను గుర్తు చేస్తూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని, మహాత్మాగాంధీ చూపిన బాటలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సన్నాహక సమావేశంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ మూగల రఘునందన్ రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నియోజకవర్గం సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

నవభూమి



## శ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 4: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ లో శ్రీ సీత రాముల వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ భీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక హోమమ్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ శ్రీ సీతా రాముల వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, మాజీ సర్పంచ్ నవీన్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, నాయకులు మోర అశోక్, గోపాల్ రెడ్డి, మోర జితయ్య, బోట్ల పెంటయ్య, నకీర్తి రమేష్, చెల్కల శ్యామ్ రావు, చెవిటి మురళి, గుడిసె ఈశ్వర్ ముదిరాజ్, మరియు యువకులు, తదితరులు పాల్గొన్నారు

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం: జిల్లా ఇన్చార్జ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్



**మేడ్చల్ - ఏప్రిల్ 4:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మాల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు బొమ్మక్ అజయ్ నాయకత్వంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ పాల్గొన్నారు.కుత్బుల్లాపూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, పావని దప్పు,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు దొర అరుణ్, అస్లాం, సాయి టింకు, రెహాన్, గాజులరామారం డివిజన్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ సల్మాన్, అభిలాష్, ప్రధాన కార్యదర్శి సందీప్ గౌడ్, కార్యదర్శి శ్యామ్, జగద్గిరిగుట్ట కార్యదర్శి ఆజాం, చింతల్ డివిజన్ అధ్యక్షుడు బాలు, ఉపాధ్యక్షుడు నజీర్ తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా మరియు అసెంబ్లీ కమిటీ, కుకట్పల్లి అసెంబ్లీ కమిటీ, ఉప్పల్ అసెంబ్లీ కమిటీ, మల్కాజ్గిరి అసెంబ్లీ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.యువత కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్ళి, సమాజంలో మార్పులు తీసుకురావాలని నేతలు పిలుపునిచ్చారు

# శేరిలింగంపల్లి కాంగ్రెస్ అధ్యక్షురాలి నియామకం

### ■ కొండవీటి సునీత రెడ్డికి నియామక పత్రం



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 4:** శేరిలింగంపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కొండవీటి సునీత రెడ్డి నియమితులయ్యారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి భీంభరత్ పామెన చేతుల మీదుగా సునీత రెడ్డి నియామక పత్రం అందుకున్నారు. మహిళా కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మైలారి పార్వతి, ఎ-బ్లాక్ ఉపాధ్యక్షురాలిగా పి.శాంతను నియమించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలుగా నియమితులైన కొండవీటి సునీత రెడ్డి



మాట్లాడుతూ శేర్లింగంపల్లి మండల పరిధిలో కాంగ్రెస్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తానని అన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళా కాంగ్రెస్ అధిష్టానం ఆదేశానుసారం అందరినీ సంఘటితపరిచి పార్టీ కార్యక్రమాలు విజయవంతం కావడానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి-బ్లాక్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కవిత, నజియా, తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి

### ■ మాజీ సిఎం కేసిఆర్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశం









**హైదరాబాద్ - ఏప్రిల్ 4:(నవభూమి ప్రతినిధి)-** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో అధినేత కేసీఆర్ అధ్యక్షతన, హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశంలో మాజీ మంత్రులు, ఏమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ రావు, వాణి దేవి, దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, పద్మ రావు గౌడ్, మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మా రెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేష్.మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, డా. మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి, మన్నె గోవర్ధన్ రెడ్డి, ముఠా జయసింహా, మాజీ చైర్మన్ మన్నె క్రిశాంక్, మాజీ చైర్మన్ గజ్జెల నగేష్, కుమారి నివేదిత సాయన్న, పంజుగుల శ్రీశైల్ రెడ్డి పాల్గొన్నారు

# జగద్గిరిగుట్టలో జై బాపు-జైబీమ్ జై సంవిధన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్






**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని 126 డివిజన్ జగద్గిరిగుట్ట పార్టీ నాయకుల ఆధ్వర్యంలనిర్వహించిన పాదయాత్రలోమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ డివిజన్,మండల స్థాయి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు..అనంతరం ఒక్క బస్తి నుండి మరొక బస్తికి మహాత్మ గాంధీ,బాబాసాహెబ్ అంబేద్కర్ గార్ల చిత్రపటాలతో పాదయాత్రను చేపట్టారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.ఇటీవలే బిజెపిప్రభుత్వంమహాత్మగాంధీవారసత్వాన్ని, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఆహ్వానించడం చాలా బాధాకరం అన్నారు.బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్పూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. జై బాపు.. జై భీమ్.. జై సంవిధన్ కార్యక్రమం క్షేత్రస్థాయిలో 26 జనవరి 2026 సంవత్సరం పాటు జిల్లా,డివిజన్, మండల,గ్రామ స్థాయిలలో సన్నాహక సమావేశాలు, పాదయాత్రలు నిరంతరాయంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, ,కృష్ణ గౌడ్, రషీద్, ఐలయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ , స్వాతి, నరేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, రవికుమార్, తిరుమలరెడ్డి, జనార్ధన్, కౌసల్య, చంద్రకళ, సాయి, ప్రవీణ్,అనిత మరియు డివిజన్, మండల,బూత్ స్థాయి స్థానిక నాయకులు,మహిళలు,కాలనీ వాసులతోపాటు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా హెడ్ కానిస్టేబుల్ దేరంగుల జంగయ్య జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 4 (నవభూమి ప్రతినిధి):** యాచారం మండల పరిధిలో మల్కిజ్ గూడ గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్, రాచకొండ సొసైటీ కోఆపరేటివ్ డైరెక్టర్ దేరంగుల జంగయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన స్నేహితులు, శ్రేయోభిలాషులు కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించారు. జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన మిత్రులు మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండి కష్టపడి కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ వరకు విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించాలని వారు ఆకాంక్షించారు. బంధువులకు, మిత్రులు ఎవరికైనా ఆపద వచ్చిందంటే తన సంపాదనలో సగం ప్రజా జీవితానికి అంకితమవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్,బోడ మధు,గడల జంగయ్య పాల్గొన్నారు

## రాచకొండ సీపీ సుధీర్ బాబుని కలిసిన కాంగ్రెస్ నాయకులు





**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 4 (నవభూమి ప్రతినిధి):** రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబుని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలోని కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ నెల 14వ తేదీన కుంట్లూరులో తమ కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానం పలికారు. రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం సీపీ సుధీర్ బాబు చూపుతున్న చొరవను కొనియాడారు. రాచకొండ కమిషనర్ ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్, పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వర్ రావు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ పెద్ద అంబర్ పేట అధ్యక్షులు బొర్ర శ్రీకాంత్, ఎల్బి నగర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ రాజశేఖర్ లు ఉన్నారు

## అకాల వర్షంతో ప్రజల ఇబ్బందులు తొలగించడానికి సంభంధిత వ్యవస్థలను సిద్ధం చేసిన డా. కోట నీలిమ

**సనత్ నగర్ 04, ఏప్రిల్ (నవభూమి):** సనత్ నగర్ నియోజకవర్గంలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షంతో పలు కాలనీలు, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. వర్షపు నీరు నిలవకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ సూచించడంతో, అధికారులు అప్రమత్తమయ్యారు. జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్, డీ ఆర్ ఎఫ్ సిబ్బందితో కలిసి పలుచోట్ల అధికారులు పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి ప్రవాహం నిలిచిపోయిన చోట్ల వెంటనే మోటార్ల ద్వారా నీటిని వెలికితీయడం, డ్రైనేజీ లైన్ల క్లీనింగ్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వంటి చర్యలు చేపట్టారు.అలాగే, డాక్టర్ నీలిమ సూచనల మేరకు ప్రతి డివిజన్ లోని కాంగ్రెస్ కార్యకర్తలను అలర్ట్ చేసి, వారిని ఫీల్డ్ లో ఉండేలా చేశారు. స్థానిక కార్యకర్తలు ప్రజలందరిని అప్రమత్తం చేస్తూ, అవసరమైన సహాయం అందించారు. కాంగ్రెస్ ఇంచార్జ్ నీలిమ ప్రతిక్షణం అధికారులతో మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షిస్తూ, ఎక్కడ ఏ సమస్య ఉంటే అక్కడ వెంటనే స్పందించేలా చూసారు.

# ఆపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అపన్న హస్తంలా ఆదుకుంటుంది

- **కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 04, (నవభూమి ప్రతినిధి) :** అపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అపన్న హస్తంలా ఆదుకుంటుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఫతేనగర్ నగర్ డివిజన్ లో నివాసం ఉంటున్న జి.అరుణ చేతికి గాయం కావడంతో నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ హాస్పిటల్ లో చేరారు. వైద్యులు చేతికి బైపాస్ సర్జరీ చేయవలసిందిగా సూచించారు. దీంతో ఆమె తనయుడు మౌనేందర్ గౌడ్ కూకట్ పల్లి లోని కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తు చేయించగా వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా(ఎల్ఓసీ ) రూ .1,00,000 లు మంజూరు అయినవి. అట్టి ఎల్ఓసి లెటర్ ను శుక్రవారం కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదగా జి అరుణ తనయుడికి బాలనగర్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మౌనేందర్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు, పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, దండగుల యాదగిరి, రాఘవేందర్, కుక్కల రమేష్, యుగేందర్, మధు గౌడ్, మేకల రమేష్, మల్లికార్జున్ యాదవ్, మస్తాన్ రెడ్డి, అయాజ్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు

# సర్వైకల్ క్యాన్సర్ నివారణలో రాందేవ్ రావు ఆసుపత్రి మరో ముందడుగు

- **నేటి బాలికలను ఆరోగ్యవంతంగా పెంచాలి**
- **రాందేవ్ రావు ఆసుపత్రి నిర్వాహకులు విక్రం దేవ్**





**కూకట్ పల్లి, ఏప్రిల్ 04, (నవభూమి ప్రతినిధి) :** నేటి బాలికలను ఆరోగ్యవంతంగా పెంచితే భవిష్యత్ తరాలు, సమాజం ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతారని రాందేవ్ రావు ఆసుపత్రి నిర్వాహకులు విక్రం దేవ్ అన్నారు. సమాజానికి సేవ చేయడంలో రాందేవ్ ఆసుపత్రి మరో ముందడుగు వేసింది. రాందేవ్ ఆసుపత్రి కార్నర్ స్టోన్ అనే సాఫ్ట్ వేర్ సంస్థ సంయుక్తంగా శుక్రవారం రిక్షా పుల్లర్స్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది పాల్గొని ఈ సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు విక్రం దేవ్ మాట్లాడుతూ పేషెంట్ కి ప్రాణాపాయ స్థితి లో కృత్రిమం గా శ్వాస ను అందించే వెంటిలేటర్ మానిటర్ తో కలిపి రూ. 24 లక్షల రూపాయలను కార్నర్ స్టోన్ సంస్థ ఆసుపత్రికి విరాళం ప్రకటించిందన్నారు. మీరా రావు మాట్లాడుతూ సమాజంలో ని నిరుపేద మహిళలు స్త్రీ సాధికారతను సాధించాలని సూచించారు. సాఫ్ట్ వేర్ సంస్థ నిర్వాహకులు అభిషేక్ గుప్త మాట్లాడుతూ రాందేవ్ రావు ఆస్పత్రి యాజమాన్యం చేస్తున్న అనేక వైద్య, సామాజిక సేవలకు అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులను అభిషేక్ గుప్తా ఘనంగా సన్మానించారు. ఆస్పత్రి ఎండి డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ప్రోగ్రామ్ ను ప్రతి బుధ, శని వారాలలో ఆసుపత్రిలో నిర్వహిస్తున్నామన్నారు. సర్వైకల్ క్యాన్సర్ ను నివారించడంలో రాందేవ్ ఆసుపత్రి గత రెండు సంవత్సరాలుగా కృషి చేస్తుందన్నారు. వ్యాక్సినేషన్ అనేది ప్రాథమిక నివారణ అని, హెచ్ పి వి కోర్టేస్ట్ అనేది రెండో నివారణ వీటి మీద కూడా అతి తక్కువ రుసుముతో అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. నిరుపేదల ఆరోగ్యానికి అయ్యే అధిక ఖర్చులను నివారించడానికి రాందేవ్ రావు ఆసుపత్రి ఎప్పుడు తన వంతు కృషి చేస్తుందన్నారు. అనంతరం డాక్టర్ ఛాయాదేవి మాట్లాడుతూ రాందేవ్ రావు ఆసుపత్రిలో పనిచేయడం నాకు ఎంతో మానసిక ఆనందాన్ని ఇస్తుందన్నారు. రాందేవ్ రావ్ ఆస్పత్రిలో ఇలాంటి మంచి కార్యక్రమం జరగడం చాలా ఆనందంగా ఉందని ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావులు అన్నారు. ఉష్శ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్నర్ స్టోన్ సాఫ్ట్ వేర్ సంస్థ నిర్వాహకులు అభిషేక్ గుప్తా, కిరణ్ తనికెళ్ళ, భార్గవి, కె నిశిల్, పవన్,కోర్ కమిటీ సభ్యులు హర్ష పీటర్ జై కార్య, సాయి మహేష్, ప్రణీత కిరణ్ వెంకటేష్ సందీప్ హరీష్, దేవేంద్ర నికిత, హరి చైతన్య మనోహర్, నందిని తో పాటు టీం సభ్యులు పాల్గొన్నారు

## వక్స్ బిల్లు ఆమోదం ఏకపక్షం: ముస్లిం సంఘాల నిరసన ర్యాలీ

- **ర్యాలీలో పాల్గొన్న ప్రతిపక్ష పార్టీలు**

**సత్తుపల్లి, నవభూమి ఏప్రిల్ 4 :** వక్స్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి విపక్షాల సూచనలను పెడచెవిని పెట్టి ఏకపక్షంగా ఆమోదం పొందేలా నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి తీసుకున్న ఏకపక్ష నిర్ణయానికి నిరసనగా పట్టణంలోని ముస్లింలు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం పార్టీలు ర్యాలీకి మద్దతు తెలిపాయి. డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ముస్లింల పట్ల విభజన ధోరణితో ఉన్నారు. ముస్లింల వలన హిందువులకు ఏదో అన్యాయం జరుగుతుందని హిందూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ హిందూ ముస్లింల పట్ల విభజన గీత ఇస్తున్నారు అన్నారు. వాస్తవాలను భారతీయులు గ్రహిస్తారని వ్వారు అన్నార. ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలను వారి నిరసించారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన తెలుగుదేశం, జనసేన, నితీష్ కుమార్ జేడీయు పార్టీలకు తగిన సమయంలో ముస్లింలు గుణపాఠం చెప్తారన్నారు. జామా మసీద్ అధ్యక్ష కార్యదర్శులు నాయబ్ రసూల్, ఎండి కమల్ పాషా, ఎస్ కే రఫీ, ఎస్ కే మౌలాలి, ఎండి రిజాజిద్దీన్, షాకీర్, అమీర్ జానీ, ఆదిల్ షరీఫ్, ఎస్ కే ఇమామ్, కాంగ్రెస్ నాయకులు గాద్దే చెన్నారావు, పింగళి సామేలు, సిపిఎం నాయకులు రావుల రాజబాబు తదితరులు ఉన్నారు.

# కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణను సత్కరించిన మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నేతలు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 3, నవభూమి ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ జన్మదినం సందర్భంగా, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ను వ్యక్తిగతంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శేరి సతీష్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బల పడేలా చేసిన సేవలు మరువ లేనివని, ఆయన నుండి తాము రాజకీయ ప్రేరణ పొందుతున్నామని అన్నారు. పార్టీకి చేసిన సేవలకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఆయన జన్మదినాన్ని ఓ ఉత్సవంగా భావిస్తున్నామని తెలిపారు. అన్ని వయసుల నేతలు పాల్గొన్న ఈ కార్యక్రమం సన్నిహితంగా, ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల మైకేల్, సంజీవరావు, రేష్మ, దేవ, సహాయం రవి, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, శేషగిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, మోయిస్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరావు జన్మదిన వేడుకలు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 04, (నవభూమి ప్రతినిధి) :** కూకట్‌పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి సీనియర్ నాయకుడు సంజీవరావు జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ నేతలు, కార్యకర్తలు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సతీష్ రెడ్డి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ప్రత్యేకంగా సంజీవరావును శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన నాయకత్వం పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే విధంగా ఆయన సేవలు అమూల్యమని కొనియాడారు. అనంతరం నాయకులు సంజీవరావుకు పుష్పగుచ్ఛాలు అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు మేకల మైకేల్, రేష్మ దేవ, సహాయం రవి, మొయిద్దీన్, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, శేషగిరి నాయుడు, రాకేష్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పివి ప్రాజెక్ట్ ఆశ్రమ పాఠశాలను గాలికి వదిలేసిన హెచ్‌ఎం పాఠశాల సిబ్బంది

**అశ్వారావుపేట రూరల్ ఏప్రిల్ 4 నవభూమి:**–స్థానిక అశ్వరావుపేట మండలం సున్నంబట్టి ఆశ్రమ పాఠశాల ప్రాంతంలో ఉన్నటువంటి పివి ప్రాజెక్ట్ ఆశ్రమ పాఠశాలను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామ్ చరణ్, బొదెబోయిన సాయి శుక్రవారం సందర్శించి ఆశ్రమ పాఠశాలలో మూలుగుతున్న సమస్యలను వెలికి తీశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు రామ్ చరణ్, సాయి మాట్లాడుతూ స్థానిక హెచ్‌ఎం, టీచర్లు, వర్కర్లు, వాచ్మెన్..

# విద్యార్థుల గొప్ప విజయాలు

**దిల్‌సుఖ్‌నగర్ ఏప్రిల్ 04, (నవభూమి ప్రతినిధి) :** (జాతీయ అనలిటికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్) జాతీయ స్థాయి రౌండ్–2 లో
మేము గర్వంగా ఆనందంతో తెలియజేస్తున్నాం జాతీయ స్థాయి రౌండ్–2 (National Analytical Aptitude Test), National Independent Schools Alliance (NISA) ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ ప్రతిష్టాత్మక Lotus Lap Public Schools, Dilsukhnagar Branch కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనతో జాతీయ రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాలు సాధించారు.




**ప్రతిభావంతులైన విజేతలు:**

మాస్టర్ ఎం. సువిధ్ మనస్ రెడ్డి (7వ తరగతి)
జాతీయ ప్రథమ స్థానం మరియు రాష్ట్ర ప్రథమ స్థానం రూ. 25,000/– నగదు బహుమతి పొందిన గౌరవనీయుడు.

బేబీ బి. యశస్వి (3వ తరగతి)
రాష్ట్ర 3వ స్థానం చిన్న వయసులో అద్భుతమైన విశ్లేషణ సామర్థ్యం చూపింది.

మాస్టర్ ధనుష్ కసర్ల (8వ తరగతి)
రాష్ట్ర 3వ స్థానం – ఉత్తమ సమస్య పరిష్కార సామర్థ్యం కనబరిచాడు.

మాస్టర్ సంగి శ్రీ రిత్విక్ (9వ తరగతి)
జాతీయ స్థాయిలో 22వ ర్యాంకు

మాస్టర్ గూడూరు (5వ తరగతి)
జాతీయ స్థాయిలో 7వ ర్యాంకు

మాస్టర్ పి. ఆశ్రిత్ కృష్ణ (4వ తరగతి)
జాతీయ స్థాయిలో 16వ ర్యాంకు

మాస్టర్ ఎం. ఓం ప్రకాష్ (6వ తరగతి)
జాతీయ స్థాయిలో 16వ ర్యాంకు

మాస్టర్ బి. సేన రెడ్డి (6వ తరగతి)
జాతీయ స్థాయిలో 22వ ర్యాంకు

కుమారి నూతన సహస్ర. కె (8వ తరగతి)
జాతీయ స్థాయిలో 19వ ర్యాంకు

ఈ విజేతలందరికీ హృదయపూర్వక అభినందనలు! మీరు చూపిన కృషి, అంకితభావం మరియు మేధస్సు మా పాఠశాలకు గౌరవం తీసుకువచ్చింది. మీరు మిగిలిన విద్యార్థులకు ప్రేరణగా నిలిచారు.

**సంస్థాపకుల మార్గదర్శనం విజయం వెనుక మద్దతు:**
ఈ ఘనతకు మూలం మా ప్రియతమ అధ్యక్షులు విద్యారత్న, పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు, %ు=ూహీూ% రాష్ట్ర సలహాదారు, లయన్ డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారు, మరియు నిర్వాహకులు శ్రీమతి కోమటిరెడ్డి మంజుల రాణి గారు. వీరి మార్గదర్శనంలో మా పాఠశాల నైపుణ్యాధారిత విద్య, లాజికల్ థింకింగ్, విశ్లేషణ సామర్థ్యాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడుతోంది.

**ప్రతిష్టాత్మక పాల్గొనడం %–% అద్భుతమైన ఎంపిక శాతం:**
3వ తరగతి నుండి 10వ తరగతి వరకు 250 మందికి పైగా విద్యార్థులు మొదటి రౌండ్ లో పాల్గొన్నారు. వారిలో 80% విద్యార్థులు రెండవ రౌండ్‌కు అర్హత సాధించారు, ఇది మా అధ్యాపకుల కృషి మరియు విద్యార్థుల పట్టుదలకు నిదర్శనం.

ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే వినూత్న ప్రయోగం:
5వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులు %ూాజ% రాష్ట్ర బోర్డు పరీక్షలు రాయడం ద్వారా పరీక్షలపై ధైర్యాన్ని పెంపొందించుకున్నారు. చాలా మంది విద్యార్థులు 65% పైగా మార్కులు సాధించడంతో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఆశ్చర్యపోయారు.
ప్రత్యేకంగా, తల్లిదండ్రులు పర్యవేక్షకులుగా విధులు నిర్వర్తించడం వల్ల వారు పిల్లల ప్రతిభను ప్రత్యక్షంగా చూడగలిగారు ఇది మా ప్రయోగాత్మక విద్యా విధానానికి మరియు పారెంటల్ ఇన్‌వాల్వ్‌మెంట్‌కు నిదర్శనం.

విద్యా రంగాన్ని మారుస్తున్న ధైర్యవంతమైన దిశ:
విద్యార్థులను పరీక్షలకు మాత్రమే కాకుండా ప్రపంచాన్ని ఎదుర్కొనే స్థాయికి తీసుకెళ్లేలా సిద్ధం చేస్తోంది. పాఠ్యపుస్తకాలను మించి, మేం ప్రయోగాత్మక విజ్ఞానం, విశ్లేషణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తున్నాం.
ఈ ఘనత విద్యా నిపుణత, కృషి, మొత్తం విద్యా వ్యవస్థ పట్ల ఉన్న మేము తీసుకునే బాధ్యతను ప్రతిబింబిస్తుంది.
విజయాలు కొనసాగాలి: మా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మరియు అంకితభావంతో పని చేస్తున్న ఉపాధ్యాయులకు మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. మీ కృషి వల్ల కు గౌరవం లభించింది. ఈ ఘనత ఇంకా ఎన్నో జాతీయ మరియు అంతర్జాతీయ విజయాలకు నాంది కావాలని ఆశిస్తున్నాం.

## వైభవంగా శ్రీమదలర్మేల్ మంగా పద్మావతీ సమేత

# శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవం

### ■ ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 04, (నవభూమి ప్రతినిధి) :** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాస్థానంలో జరిగిన శ్రీమదలర్మేల్ మంగా పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల 34వ వార్షిక బ్రహ్మోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని, స్వామి వారి కృపా ప్రజలందరి పై ఉంటుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కాలనీ ప్రెసిడెంట్ వద్దేపల్లి రాజేశ్వర్ రావు, దేవినేని ప్రసాద్, నాని, నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, కృష్ణంరాజు, మల్లయ్య, అల్లం మహేష్, హరికృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ నగర్ రైల్వే ట్రాక్ సమీపంలో రోడ్డుపై నిరంతరం పారుతున్న డ్రైనేజీ నీరు

### అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని రైల్వే ట్రాక్ వెంబడి నిరంతరం డ్రైనేజీ నీరు ప్రవహిస్తూ రోడ్లపై పారుతున్న విషయాన్ని స్థానిక ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు . కార్పొరేటర్ సునీత రామ్ యాదవ్ శుక్రవారం జలమండలి , జిహెచ్ఎంసి , రైల్వే అధికారుల బృందంతో కలిసి పర్యటించారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకుండా లేకపోవడంతో రైల్వే ట్రాక్ వెంబడి మురికి నీరు ప్రవహిస్తోంది. వెంటనే రోడ్లపైకి డ్రైనేజీ నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ సునీత రామ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ తోపాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## టయోటా బ్రాండ్ మార్కెట్లో అత్యుత్తమ నమ్మకాన్ని సంపాదించుకుంది

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 04, (నవభూమి ప్రతినిధి) :** టయోటా బ్రాండ్ మార్కెట్లో అత్యుత్తమ నమ్మకాన్ని సంపాదించుకుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి అన్నారు. ప్రగతి నగర్‌లో హర్ష టయోటా వారు నిర్వహించిన మెగా కార్నివాల్ సేల్స్ ను శుక్రవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి తో పాటు హర్ష టయోటా వైస్ ప్రెసిడెంట్ స్వామి, ఆంధ్ర–తెలంగాణ టయోటా న్యూ కార్స్ హెడ్ ప్రశాంత్, మార్కెటింగ్ హెడ్ సుమంత్ లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాదె శివ చౌదరి మాట్లాడుతూ, టయోటా కార్లు కేవలం తక్కువ నిర్వహణ ఖర్చుతోనే కాకుండా, పునర్విక్రయ సమయంలోనూ మంచి రీసెల్ వాల్యూ కలిగి ఉంటాయి. కస్టమర్ పెట్టిన ప్రతి రూపాయి విలువను తిరిగి పొందే అవకాశం కలిగించే ఈ కార్లు మన దేశ మార్కెట్లో ఉండటం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ మీటింగ్ కారణంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ కార్యక్రమానికి హాజరుకాలేకపోయినా ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసి, హర్ష టయోటా బృందాన్ని అభినందించారు. కాగా సందర్శకులు, కస్టమర్లు పెద్ద సంఖ్యలో హాజరై కార్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవింద్ గౌడ్, రమణ, చందు తదితరులు పాల్గొన్నారు

## ఇన్‌ఫ్రారెడ్ సెన్సార్‌లు, డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ ప్లాట్‌ఫాంల అభివృద్ధి

■ ప్రీ-ఐపీవోలో భాగంగా డి సిరీస్ కింద రూ. 175 కోట్లు సమీకరించిన టోన్‌బో ఇమేజింగ్

**హైదరాబాద్, 04, ఏప్రిల్ (నవభూమి):** వ్యూహాత్మక డిఫెన్స్ టెక్నాలజీల్లో అంతర్జాతీయంగా అగ్రగామిగా కొనసాగుతున్న టోన్‌బో ఇమేజింగ్ ప్రీ–ఐపీవో ఫండింగ్ సిరీస్–డీలో భాగంగా ఫ్లోరిన్‌ట్రీ అడ్వైజర్స్, టెనేసిటీ వెంచర్స్, ఎక్స్‌పోర్ట్–ఇంపోర్ట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ. 175 కోట్లు సమీకరించింది. ఆధునిక యుద్ధ రీతుల్లోని ముప్పులను సమర్థవంతంగా ఎదుర్కొనగలిగే కొత్త తరం ఇన్‌ఫ్రారెడ్ సెన్సార్లను అభివృద్ధి చేసేందుకు, అత్యంత శక్తివంతమైన మైక్రోవేవ్ టెక్నాలజీలను వినియోగంలోకి తెచ్చేందుకు, అలాగే అంతర్జాతీయంగా కార్యకలాపాలను విస్తరించేందుకు నిర్వహణ మూలధనంగా ఈ నిధులను ఉపయోగించుకోనుంది. వేగంగా వృద్ధి చెందుతున్న సీ 4%ఐఎస్‌ఆర్%‌ మార్కెట్లో అవకాశాలను అందిపుచ్చుకునే క్రమంలో టోన్‌బో సంస్థ ఐపీవోకి దరఖాస్తు చేసుకునే ప్రయత్నాల్లో ఉన్న నేపథ్యంలో ఈ నిధుల సమీకరణ కీలకంగా మారింది.

టోన్‌బో గతంలో ఆర్టిమాన్, క్వాల్‌కామ్, సెలెస్టా, ఎడెల్వీజ్, హెచ్‌బీఎల్ ఇంజినీరింగ్ వంటి ఇన్వెస్టర్ల నుంచి రూ. 300 కోట్లు సమీకరించింది. కంపెనీ టెక్నాలజీని 30 పైగా దేశాల్లోని రక్షణ బలగాలు ఉపయోగిస్తున్నాయి. ఇజ్రాయెలీ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్), యూ.ఎస్. నేవీ సీల్స్, నాటో, ఆర్మేనియా రక్షణ శాఖ, భారతీయ రక్షణ శాఖ మొదలైనవి ఈ జాబితాలో ఉన్నాయి. "అధునాతన డిఫెన్స్ టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో టోన్‌బో ఏర్పాటైంది. అధునిక యుద్ధ రీతులు పెరుగుతున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో మెరుగైన సెన్సార్లు, తక్కువ విద్యుత్తును ఉపయోగించే కంప్యూటర్ విజన్, సంప్రదాయేతర ఆయుధాలు మొదలైనవి కీలకంగా ఉంటాయి. ఇన్‌ఫ్రారెడ్ ఇమేజింగ్, డైరెక్టెడ్ ఎనర్జీ సొల్యూషన్స్‌లో కొత్త ఆవిష్కరణలు చేసేందుకు, అంతర్జాతీయంగా కార్యకలాపాలు విస్తరించేందుకు ఈ పెట్టుబడులు మాకు ఉపయోగపడతాయి. ప్రపంచవ్యాప్తంగా రక్షణ బలగాలరకు తక్కువ ఖర్చుతో కూడుకున్న, అధునాతన భద్రతా సాధనాలను అందించడంపై మరింతగా దృష్టి పెడుతున్నాం" అని టోన్‌బో ఇమేజింగ్ ఫౌండర్, సీఈవో అరవింద్ లక్ష్మీకుమార్ తెలిపారు. "భవిష్యత్ డిఫెన్స్ టెక్నాలజీకి టోన్‌బో ఇమేజింగ్ ప్రాతినిధ్యం వహిస్తోంది. ఇమేజింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అటానామస్ సిస్టమ్స్‌లో అపార అనుభవం ఉన్న టోన్‌బో ఇమేజింగ్ వర్ధమాన అంతర్జాతీయ భద్రతా సవాళ్లను పరిష్కరించే విధంగా పటిష్టమైన స్థితిలో ఉంది. భారత్‌కి చెందిన గ్లోబల్ టెక్ వ్యాపార సంస్థ పటిష్టంగా విస్తరించేందుకు అరవింద్, ఆయన మేనేజ్‌మెంట్ బృందంతో చేతులు కలపడంపై మేము ఆసక్తిగా ఉన్నాం" అని ఫ్లోరిన్‌ట్రీ క్యాపిటల్ వ్యవస్థాపకుడు మాథ్యూ సిరియాక్ తెలిపారు. "టోన్‌బో తదుపరి వృద్ధి దశగా ముందుకెళ్లడంలో తోడ్పడేలా ఇన్వెస్ట్ చేసే అవకాశాన్ని దక్కించుకోవడంపై మేము ఆసక్తిగా ఉన్నాం. టెక్నాలజీ, డొమైన్‌పై అపార అవగాహనతో అత్యుత్తమ ఉత్పత్తులను అందించే టోన్‌బోలాంటి కంపెనీలకు తోడ్పాటు అందించేందుకు టెనేసిటీ ఏర్పడింది. రాబోయే రోజుల్లో డిఫెన్స్ రంగంలో అగ్రగామి భారతీయ సంస్థగా టోన్‌బో ఎదుగుతుందని విశ్వసిస్తున్నాం" అని టెనేసిటీ వెంచర్స్ సహ వ్యవస్థాపకుడు రోహిత్ రాజ్దాన్ తెలిపారు.

## కేటీఆర్ బెదిరింపులు,ఆయన రాజకీయ దురహంకారానికి నిదర్శనం : డా. కోట నీలిమ

**హైదరాబాద్ 04, ఏప్రిల్ (నవభూమి):** బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం కోసం తహతహలాడుతూ తమ రాజకీయ అపరిపక్వతను బయటపెడుతున్నారని కాంగ్రెస్ నాయకురాలు డా. కోట నీలిమ మండిపడ్డారు. ఏ రాజకీయ పార్టీ అయినా పెట్టుబడిదారులను, సామాన్య ప్రజలను బెదిరించడం, ఏదో ఒక సాకుతో అభివృద్ధిని అడ్డుకోవడం, భయపెట్టడం తగదని ఆమె హితవు పలికారు. హెచ్ సీ యూ నిరసనల నేపథ్యంలో ప్రస్తావ–నలోకి వచ్చిన కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని అభివృద్ధి ప్రాజెక్టుల్లో పాలుపంచుకునే పెట్టుబడిదారులను, పౌరులను లక్ష్యంగా చేసుకుంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె టి రామారావు చేసిన పస లేని ప్రకటనపై ఆమె స్పందించారు.'ప్రజాస్వామ్యంలో ఎలాంటి రాజకీయ పార్టీ ఇటువంటి బెదిరింపులు చేస్తుంది? ఇవి రాష్ట్ర అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపించే చర్యలు. తెలంగాణ ప్రజలు ఇలాంటి రాజకీయాలను అంగీకరించరు,' అని నీలిమ అన్నారు.కె టి రామారావు రాజకీయ అజ్ఞానం, అధికారం కోసం ఆయన తహతహలను ఈ ప్రకటన బయటపెడుతోందని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాల నిరంతరతను మరియు అభివృద్ధి ప్రాజెక్టుల కొనసాగింపుని నమ్ముతుందని ఆమె అన్నారు.

'తెలంగాణలో సాధారణ ప్రజలు, కక్షసాధింపు రాజకీయాలకు బలికావాల్సిన అవసరం లేదు. విద్యార్థి నిరసనలు, అభివృద్ధి ప్రాజెక్టులు, పర్యావరణ సమస్యలు %–% ఇవన్నీ తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం తప్ప మరొకటి కాదని ఆమె విమర్శించారు. ఇది తొలిసారి కాదని, గతంలోనూ కేటీఆర్ తన రాజకీయ అపరిపక్వతను ప్రదర్శించారని నీలిమ అన్నారు.

'మొదట, 2023 ఎన్నికల్లో బీ అర్ ఎస్ హ్యాట్రిక్ కొడుతుందని అన్నాడు, అది




గ్రౌండ్ రియాలిటీని గ్రహించ లేకపోయిన విషయాన్ని చూపింది. రెండవది, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అన్ని సీట్లు గెలుస్తుందని చెప్పి, ఆయన తెలంగాణ రాజకీయాలను అర్థం చేసుకోలేక పోతున్నారని స్వయంగా నిరుపించుకున్నారు. మూడవది, హైడ్రా వంటి పర్యావరణ పరిరక్షణ చర్యలను వ్యతిరేకించి రాజకీయ లబ్ధి పొందాలని చూశాడు. కానీ ఇప్పుడు, అదే వ్యక్తి హెచ్ సీ యూ భూవివాదంలో పర్యావరణ పరిరక్షణకు మద్దతు పలుకుతున్నాడు.' రామారావు తన అవకాశవాద, వీకెండ్ స్టైల్ రాజకీయాలతో తెలంగాణ ప్రజలను పూర్తిగా గందరగోళానికి గురి చేశాడు. ఒక విషయం మాత్రం స్పష్టంగా ఉంది %–% ప్రజలు, సమస్యలు ఇవేమీ ఆయనకు ముఖ్యమైనవి కావు. ఆయనకు ఒక్కటే ముఖ్యం %–% రాజకీయ అధికారం.'హెచ్ సీ యూ భూవివాదాలపై భవిష్యత్ దారిలో, నీలిమ ఇలా అన్నారు: 'సంరక్షణ మరియు అభివృద్ధి రెండూ సాధ్యమే. ఇది చర్చ మరియు సంప్రదింపుల ద్వారా సాధించవచ్చు. ప్రభుత్వం ఒకతాటి కలిపే ప్రయత్నం చేస్తుంది, ఇది అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాలను తీసుకువస్తుందని ఆమె వివరించారు

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

**చింతకాని, నవభూమి, ఏప్రిల్ 4:** సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ళ నాగసురారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో శుక్రవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించటం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కల్పించే లక్ష్యంతో డిప్యూటీ సీఎం, రాష్ట్ర, ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మచ్చులు మల్లు భట్టి విక్రమార్క ఈ పథకాన్ని రూపకల్పన చేశారన్నారు. నేటి నుంచి రాష్ట్రంలో ప్రతి ఒక్కరు దొడ్డు బియ్యం తినే అవసరం లేకుండా సన్నబియ్యం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం అధిక నిధులు ఖర్చుపెట్టి పనిచేస్తుందని తెలియజేశారు. కుటుంబంలో ప్రతి ఒక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అలవాల జనార్దన్ రావు, మందటి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు మండే కృష్ణయ్య, మండే రామలింగయ్య సిపిఎం నాయకులు వత్సవాయి జానకిరాముడు, కొల్లి నారాయణ, లింగం కోటేశ్వరరావు, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, గ్రామ పెద్దలు మండే చంద్రయ్య, రెడ్డిమల్ల వెంకటరెడ్డి, రేషన్ డీలర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు తల్లిదండ్రులు సమాజం మెచ్చేలా ఉండాలి




**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 4:** విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులకు నచ్చేలా, సమాజం మెచ్చేలా జీవించాలని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. విశ్వశాంతి లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసించిన గత పదేళ్ల కాలంలో తమ అనుభవాలను పంచుకున్నారు. తమకు సహకరించిన యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. చదువుతోపాటు మంచి సంస్కృతి , సాంప్రదాయం అలవర్చుకోవాలని పసుపులేటి నాగేశ్వరరావు సూచించారు. పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు అనిల్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని హర్షియా అనే విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం నరుకుల్ల సత్యనారాయణ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**చింతకాని, నవభూమి ఏప్రిల్ 4:** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చింతకాని సహకార సంఘం అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం చింతకాని సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెఫెడ్ డి ఎం సునీత, తాసిల్దార్ కూరపాటి అనంతరాజులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ ప్రణాళికా శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని లక్ష్యంతో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని కొనియాడారు. రైతులందరూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో క్వింటాకు2225 రూపాయల మద్దతు ధర లభిస్తుందని రైతులు తేమశాతం 14 నుంచి ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి మానస ఆత్మ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, తూము కోటేశ్వరరావు, సహకార సంఘం ఉపాధ్యక్షులు మాదినేని రవి డైరెక్టర్లు కిలారు మనోహర్ బాబు, నన్నక కోటయ్య, నాయకులు కన్నెబోయిన గోపి, సీఈఓ ఎం శ్రీనివాసరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 4 నవభూమి:** 5 ఏప్రిల్ 2025 శనివారం ఉదయం 8 నుండి 12 వరకు 33 కేవి ఫీడర్ మెయింటెనెన్స్, ట్రీ కటింగ్ కలదు కావున అన్నపురెడ్డిపల్లి, నరసాపురం, మర్రిగూడెం, పెంట్లం, భాస్కరపురం, బుచ్చన్నగూడెం, కంపగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున వినియోగదారులు మరియు రైతులు సహకరించగలరని విద్యుత్ శాఖ కోరింది

# ప్రారంభమైన మొట్టమొదటి బి2 రెవెన్యూ యాక్సిలరేటర్ ఐ కొలాబ్

■ **700 బిలియన్ల పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ స్టార్టప్‌లకు అవకాశాలకై సహాయపడుతుంది**

**హైదరాబాద్ 04, ఏప్రిల్ (నవభూమి):** భారతదేశంలో మొట్టమొదటి బి2జి (వ్యాపారం-నుండి-ప్రభుత్వం) రెవెన్యూ యాక్సిలరేటర్ , స్టార్టప్‌లు పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ ల్యాండ్‌స్కేప్ యొక్క చిక్కులను అధిగమించటంలో సహాయపడుతున్న రామిన్‌స్టో కార్యక్రమం అయిన ఐకొలాబ్ ( ఐకాలాబ్) హబ్ ఫౌండేషన్ (ఐకాలాబ్), నగరంలో తమ కార్యకలాపాలను ప్రారంభించింది. ఐకొలాబ్ వినూత్న పరిష్కారాలతో స్టార్టప్‌లను, ప్రజా సంక్షేమం %ఙ% పరిపాలన కోసం నిరంతరం వైవిధ్యతను తీసుకువచ్చే పరిష్కారాల అవసరం ఉన్న ప్రభుత్వ సంస్థలను మరియు వ్యూహాత్మక ఎనేబులర్స్ ను కలిపి, ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ అయిన ప్రభుత్వ రంగంలోని అవకాశాల నుండి ప్రయోజనం పొందేలా ఒక పర్యావరణ వ్యవస్థను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఐకొలాబ్ కి 25,000 చదరపు అడుగుల కార్యాలయ స్థలం ఉంది, ఇది ప్రారంభ దశ స్టార్టప్‌ల వ్యవస్థాపకులు తమ వెంచర్‌లను అనుసంధానించటానికి, నేర్చుకోవడానికి మరియు విస్తరింప చేయడానికి సహకార వాతావరణాన్ని అందిస్తుంది. ఇది రామిన్‌స్టో లిమిటెడ్ యొక్క మూడు దశాబ్దాల నైపుణ్యాన్ని ఉపయోగించుకుంటుంది, వ్యూహాత్మక మార్గదర్శకత్వం అందిస్తూనే, మార్కెట్ అవకాశాలు, విజయం సాధించడానికి సరైన పర్యావరణ వ్యవస్థను అందిస్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ లిసమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్లు, పరిశ్రమలు వాణిజ్యం మరియు చట్టపరమైన వ్యవహారాల గౌరవ మంత్రి శ్రీ డి శ్రీధర్ బాబు గారు హాజరయ్యారు. ప్రముఖ వక్తలు ఆలోచనా నాయకులు, జె ఏ చౌదరి (వ్యవస్థాపకుడు, ఐఎస్ఎఫ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఐటి సలహాదారు), అలోరియా జి . ఆర్ ., %ஙூ% (రిటైర్డ్) (గుజరాత్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి) మరియు సుజిత్ జాగిర్దార్ (సిఇఓ , టి-హబ్)లి, ఇతర నాయకులు, పరిశ్రమ దిగ్గజాలు ప్రభుత్వ సహకారం ద్వారా ఆవిష్కరణలను పెంపొందించడంపై వారి పరిజ్ఞానం పంచుకున్నారు.



తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్ %ఙ% కమ్యూనికేషన్లు, పరిశ్రమలు %ఙ% వాణిజ్యం మరియు శాసన సభ వ్యవహారాల గౌరవ మంత్రి శ్రీ డి శ్రీధర్ బాబు మాట్లాడుతూ , "ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా ఆవిష్కరణలను నడిపించడంలో ఐకొలాబ్ హబ్ ఫౌండేషన్ ఒక ముఖ్యమైన ముందడుగు. ప్రభుత్వ సేకరణ వ్యవస్థను నావిగేట్ చేయడంలో స్టార్టప్‌లు తరచుగా ఇబ్బంది పడుతుంటాయి, వైవిధ్యమైన పరిష్కారాలు అవసరమయ్యే భారీ మార్కెట్ ఇది. ఐకొలాబ్ వంటి కార్యక్రమాలు ఈ రంగంలో అభివృద్ధి చెందడానికి సరైన సాధనాలు, నైపుణ్యం మరియు నెట్‌వర్క్‌లను అందిస్తాయి. తెలంగాణ ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలను స్వాగతిస్తుంది. రాష్ట్రంలో ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసే ఇటువంటి సహకారాలను పెంపొందించడానికి కట్టుబడి ఉంది..." అని అన్నారు. స్టార్టప్‌లు, ప్రభుత్వ ప్రతినిధులు మరియు పరిశ్రమ నాయకులతో సహా కీలక వాటాదారుల మధ్య అర్థవంతమైన సంభాషణకు ఈ కార్యక్రమం ఉత్ప్రేరకంగా పనిచేసింది, ప్రభావవంతమైన బి 2జి సహకారాల కోసం వ్యూహాలపై దృష్టి సారించింది. ఐకొలాబ్ ముందంజలో ఉండటంతో, భారతీయ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ ఆవిష్కరణ, ప్రభుత్వ రంగ అనుసంధానము మరియు విస్తరింప చేయతగ్గ వృద్ధి యొక్క కొత్త శకానికి సిద్ధంగా ఉంది.

# మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

■ **రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

■ **కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 04 :** మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి లోని తన క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూ ఢిల్లీ ఆర్థిక సహాయంతో, ఖమ్మం జిల్లా మత్స్యకార గిరిజనుల అభివృద్ధి కొరకు పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో 3 రోజుల శిక్షణ తో పాటు, వారి ఆర్థిక అభివృద్ధి, చేపల పట్టుబడి కోసం వలలు తదితర సామాగ్రి కలిపి ఒక్కొక్కరికి 8 వేల 500 రూపాయల విలువ చేసే సామాగ్రి చొప్పున 50 మంది గిరిజన మత్స్యకారులకు మంత్రి అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అన్ని రకాలుగా అండదండలుగా ఉంటుందని అన్నారు. దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు అందజేశారు. దివ్యాంగ సోదరులకు గతంలోనే మూడు చక్రాల వాహనాలు పంపిణీ చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని రాష్ట్రంలోని దివ్యాంగులందరికీ వాహనాలు భవిష్యత్తులో అందిస్తుందని అన్నారు. అనంతరం కూసుమంచిలో 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాస చారి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







